క్లుప్తంగా

వాహనాల తనిఖీ

తెనాలిరూరల్:జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో తెనాలి టూ టౌన్ పోలీసులు వాహన తనిఖీల స్పెషల్ డ్రైవ్‌ను గురువారం చేపట్టారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని స్థూపం సెంటరులో సీఐ డి. రవీంద్రబాబు, ఎస్ఐలు పి. లలిత్‌కుమార్, సురేష్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలను పాటించాలన్నారు. అన్ని పత్రాలు ఉండాలని చెప్పారు. బైక్‌ల సైలెన్సర్లు మార్చడం, హారన్‌లు మార్చడం చేయకూడదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్రాలు లేని, లైసెన్సు లేని వాహనదారులను గుర్తించి అపరాధ రుసుం విధించారు.

వాహనాలు సీజ్ ....

మైనర్లు నడుపుతున్న వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. రూరల్ సీఐ ఆధ్వర్యంలో ఎస్ఐ కె. ఆనంద్ మండలంలో గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. మైనర్లు నడుపుతున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. 10 మందికి జరిమానా విధించారు. డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల తల్లిదండ్రులు, నిబంధనలు పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అంగలకుదురులో విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థినులు, మహిళల భద్రత తమకు ప్రాధాన్యమని చెప్పారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

కొల్లిపర:మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. కొల్లిపర మండల కేంద్రంలో గురువారం ఈవ్ టీజింగ్ నిరోధక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ కళాశాలల పరిసరాలు, తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి, అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులను తనిఖీ చేశారు. మైనర్లు వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడుతున్న వాహనదారులను గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే 112 లేదా సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రతకు భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

తెనాలిరూరల్:బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. చెంచుపేటకు చెందిన 16 ఏళ్ల బాలిక ఈ నెల 19న కనబడకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. చెంచుపేట ప్రాంతానికే చెందిన యువకుడు వెంకట అఖిల్ బాలికను తీసుకెళ్లినట్లు గుర్తించారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి గురువారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

డిపో మేనేజర్ మొండి వైఖరి విడనాడాలి

తెనాలిఅర్బన్:ఆర్టీసీ డిపో మేనేజర్ మొండి వైఖరిని నిరసిస్తూ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ సమీపంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. వి.శంకరరావు, కె.ఆశోక్‌కుమార్, బి.శ్రీనివాసరావు, బి.సల్మాన్ రాజులు దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల డిపో మేనేజర్ నిరంకుశంగా వ్యవహిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జోనల్ నాయకులు ఐ.రాజేష్ ఖన్నా, జిల్లా కార్యదర్శి ఈపూరి విజయ్‌కుమార్, డిపో కార్యదర్శి ఎన్.సుధాకర్, గ్యారేజీ అధ్యక్ష కార్యదర్శులు దీపాల దేవ శ్రీనివాసరావు, వి.జోషి బాబు, మహిళ నాయకులు దానబోయిన లక్ష్మీ పార్వతి దేవి, ఉన్నం మణికుమారి, సిహెచ్.గోవిందమ్మ, జి.భూలక్ష్మి, కె.యల్.ప్రభావతి, వి.అరుణ, తదితరులు పాల్గొన్నారు.

టూ టౌన్ ఎస్ఐ బాధ్యతల స్వీకారం

తెనాలిరూరల్:తెనాలి టూ టౌన్ ఎస్ఐగా పి. సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఫిరంగిపురం నుంచి ఆయన బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ రవీంద్రబాబు, డీఎస్పీ జనార్దనరావును మర్యాదపూర్వకంగా కలిశారు.

తోపుడు బండి అందజేత

తెనాలిటౌన్:రూరల్ ప్రాంతంలోని ఆటోనగర్‌లో 22వ వార్డుకు చెందిన పేద మైనారిటీ మహిళా షేక్ సభియకు వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ బేగ్ తోపుడు బండి అందచేశారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజీ, నాగూర్, షేక్ నజీర్, ఎస్సీ నాయకులు చలపతిరావు, ఆర్‌కే సెంటర్ సభ్యులు చదలవాడ వేణు, చల్లా శివ కుమార్ పున్నారావు, వంశీపాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర

కొత్తపేట రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న డాక్యుమెంట్ రైటర్స్

తెనాలిటౌన్:రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర పన్నారని సీఐటీయూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల పేరుతో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులను పిలిచి అవి సఫలం కాకుండా చేశారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.బాబుప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక కొత్తపేటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట, గంగానమ్మపేటలోని పశ్చిమ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద గురువారం దస్తావేజులేఖరులు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు, ఇతర సహాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించారు. దస్తావేజులేఖరులు చేస్తున్న ఈ పెన్ డౌన్ కార్యక్రమానికి సీఐటీయూ నేతలు కె.బాబు ప్రసాద్, షేక్ హుస్సేన్ వలి సంఘీభావం తెలిపారు. బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి దస్తావేజులేఖర్ల పాత్ర కీలకమైనదని చెప్పారు. ప్రభుత్వం వీరి ఉనికిని ప్రశ్నార్థకం చేస్తూ జీవో నెంబర్ 396 తెరపైకి తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు చంద్రబాబు నాయుడు ఇదే మాదిరిగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసినట్టు గుర్తు చేశారు. ఈ విధమైన పరిపాలన అందించి ప్రజలకు ఈయన ఒరగబెట్టేది ఏమిటో అర్థం కావడం లేదని మండిపడ్డారు. తక్షణం జీవో నెంబర్ 396 విరమించుకొని, పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు, రిజిస్ట్రార్ కార్యాలయాలకు మధ్య వారధిగా ఉంటూ నమ్మకమైన సేవలందిస్తున్న డాక్యుమెంట్ రైటర్ల జీవనోపాధిని దెబ్బతీస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రైవేటీకరణ విధానాన్ని తక్షణం విరమించుకోవాలని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిద్ధం ఆంజనేయులు, వై. పేరయ్య, జి. రాంబాబు, పి.కాకులేశ్వరరావు, టి. శ్రీధర్, కే. నాగేశ్వరరావు, వై. రవికుమార్, వ్యాసం మురళి, జె. బాలాజీ, పసుపులేటి కిరణ్, కె. బాలాజీ గుప్తా, సిహెచ్. ప్రసాద్, వి. వెంకటేశ్వరరావు, , ఎం. రాజేంద్ర, గఫార్, ఆలీ, మంచాల శ్రీను, కరేటి విష్ణు, సుభాని, లక్కోజు రవి పాల్గొన్నారు.

నిలిచిన పనులతో ప్రజలకు అవస్థలు

డివైడర్ నిర్మాణం కోసం తవ్వి వదిలేసిన దృశ్యం

తెనాలిరూరల్: డివైడర్ నిర్మాణం కోసం చేపట్టిన పనులు నిలిచిపోయిన కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోడ్డులో ఇసుక, కంకర వేసి వదిలేయడంతో ఓ వైపు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని మల్లెపాడు గ్రామంలోని ప్రధాన రోడ్డులో డివైడర్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. శాంతినగర్‌కు ఆనుకుని గ్రామం ఉండడంతో పట్టణ పరిధిలోని రోడ్డు, డివైడర్‌కు సమాంతరంగా రోడ్డు నిర్మాణం చేశారు. శాంతినగర్‌లో ఉన్న విధంగానే డివైడర్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. టెండర్లు పిలిచి పనులు కాంట్రాక్టర్‌కు అప్పగించారు. డివైడర్ నిర్మాణం కోసం రెండు రోడ్డుల మధ్య మట్టిని తవ్వేశారు. నిర్మాణానికి అవసరమైన ఇసుక కంకరను తూర్పు వైపు ఉన్న రోడ్డులో పోశారు. ఇక పనులు ప్రారంభించడమే తరువాయి. ఇంతలో ఏం జరిగిందో ఏమో? హఠాత్తుగా పనులు నిలిచిపోయాయి. ఇసుక కంకర కారణంగా ఓ వైపు రోడ్డులో రాకపోకలు జరగడంలేదు. ఉన్న పడమర వైపు రోడ్డులోనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఆటోలు ఎదురెదురుగా వచ్చినా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. డివైడర్ నిర్మాణం కోసం సుమారు రెండు అడుగుల మేర తవ్వి వదిలేయడంతో రాత్రి వేళల్లో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. టీడీపీ చెందిన కొందరు ఉద్దేశపూర్వకంగానే పనులు నిలిపివేయించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఎంపీడీవో అత్తోట దీప్తిని వివరణ కోరగా గ్రామంలో నిధులు మంజూరుకు తీర్మానం ఆమోదం పొందామని, పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండు రోజుల క్రితం పనులు ప్రారంభించాడని తెలిపారు. అయితే పనులు జరగలేదని గ్రామస్తులు తెలిపారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు

అవగాహన కల్పిస్తున్న అధికారులు, విద్యార్థులు

తెనాలిరూరల్: మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తుగా మారే ప్రమాదం ఉందని తెనాలి టూ టౌన్ సీఐ దాసరి రవీంద్రబాబు తెలిపారు. స్థానిక ఎన్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల సర్ సీవీ రామన్ హాల్‌లో 'సంకల్పం' పేరిట గురువారం ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమంలో టూ టౌన్ సీఐ దాసరి రవీంద్రబాబు, వన్ టౌన్ సీఐ సీహెచ్. రాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సీఐ రవీంద్రబాబు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడతాయని చెప్పారు. క్షణికానందం కోసం జీవితాన్ని పణంగా పెట్టవద్దని సూచించారు. చదువు, క్రమశిక్షణ, మంచి స్నేహితులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకాలు విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేరుస్తాయన్నారు. గంజాయి రహిత సమాజ నిర్మాణ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 'సంకల్పం' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వన్ టౌన్ సీఐ సీహెచ్. రాంబాబు మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడకుండా, చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. యువతలో చైతన్యం కల్పించేందుకు ఈగల్ ఐజీ రవికృష్ణ చేపట్టిన సంకల్పం కార్యక్రమాలు అభినందనీయమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, నిల్వ, రవాణా, క్రయవిక్రయాలు చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన వారికి కఠిన శిక్షలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే సందేశంతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డయల్ 1972 గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ ప్రకాష్, టూ టౌన్ ఎస్ఐలు లలిత్ కుమార్, సురేష్, గుంటూరు ఈగల్ టీమ్ కానిస్టేబుల్ పోతురాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొంగళ్ల భవనం ప్రారంభం

కుంచవరం(తెనాలి):కొల్లిపర మండల గ్రామం కుంచవరంలో వేంచేసియున్న శ్రీవారాహి అమ్మవారి ఆలయంలో గుప్త నవరాత్రులు ఏడో రోజైన గురువారం కొనసాగాయి. అమ్మ వారికి అభిషేకాలు, అలంకారాలను వేదపండితులు వైభవంగా జరిపారు. ఇదే సందర్భంగా దివంగత ప్రొఫెసర్ వంగా జయరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి సీతాకుమారి, కుమారులు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి–ప్రణీత, కుమార్తె పల్లె లలిత–మనోహర్‌రెడ్డి, చిన్నకుమారుడు శ్రీరాంరెడ్డి–శ్రేయశ్రీ దంపతులు అమ్మవారి కోసం నిర్మించిన పొంగళ్ల భవనాన్ని ప్రారంభించారు. భవనాన్ని ప్రారంభించిన వంగా సీతా కుమారి పొంగలి చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భవనం పైభాగంలో తెనాలికి చెందిన కంప్యూటర్ షాపీ యజమాని స్వర్గీయ ఎస్.కొండారెడ్డి మల్టీపర్పస్ హాలును డాక్టర్ వంగా బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎస్.శంకరరెడ్డి పాల్గొన్నారు. వంగా సాంబిరెడ్డి, వంగా వారి కుటుంబీకులు, ఆలయ ధర్మకర్తలు తన్నీరు శ్రీనివాసబాబు–నాగమల్లేశ్వరి దంపతులు, లలిత ప్రసాద్, జయలక్ష్మి, పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 7.26 గంటలకు జరిగే పూర్ణాహుతిలో భక్తులు పాల్గొనాలని ధర్మకర్తలు కోరారు.

కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గడ్డిబొమ్మ దహనం

గడ్డిబొమ్మను దహనం చేసి నినాదాలు చేస్తున్న కార్యకర్తలు

తెనాలి:నీట్ ప్రశ్నపత్రం లీకేజీ, దీనిపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా తెనాలిలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గడ్డిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా రామకృష్ణ ఆధ్వర్యంలో బోసురోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద గడ్డిబొమ్మను దహనం చేసి నినాదాలు చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జి, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలను పోలీసులు అరెస్టు చేసిన తీరుకు నిరసనగా ఈ కార్యక్రమం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలపై కేసులు పెట్టరాదని, చనిపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 150 పైగా ప్రశ్నపత్రాల లీకేజీకి, విద్యార్థులపై లాఠీఛార్జికి బాధ్యత వహిస్తూ ప్రధాన నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలన్నారు. పెదరావూరు శంకర్, ప్రమోద్ నాయుడు, శ్రీపతి, తోటా రాముడు, సన్నీ, విద్యార్థి సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యకర్తలు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

అన్నదానం చేస్తున్న విజయ్‌నాయుడు

తెనాలి:పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు మైలా విజయ్‌నాయుడు గురువారం అన్నదానం చేశారు. స్థానిక రైల్వేస్టేషను సమీపంలో శ్రీశివ లింగేశ్వరస్వామి భక్తబృంద సేవాసమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో వృద్ధులు, వికలాంగులు, నిరాశ్రయులకు అన్నవితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు కఠారి హరీష్, షేక్ దుబాయ్‌బాబు, ఆవుల భానుప్రకాష్ చౌదరి, పెదలంక వెంకటేశ్వరరావు, షేక్ మీరావలి, ఎన్ఆర్‌కే శర్మ, మల్లెబోయిన రాము, అమర్తల శ్రీనివాసరావు, అజిత్, నాని, అసద్, రబ్బు, జస్వంత్, శామ్యూల్, బాబి, కృష్ణం రాజు, నాగరాజు, పిల్లి ప్రేమరాజు, టి.ప్రభాకరరావు, ఎం.కోటేశ్వరరావు, బాలకృష్ణానాయక్, రాజేంద్ర, వి.సతీష్, వెంకయ్యనాయుడు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఎయిర్ వింగ్‌కు విద్యార్థులు ఎంపిక

ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్ ఇస్తున్న అమిత్ సింగ్

తెనాలిఅర్బన్:ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ సెలక్షన్స్‌ను మారీసుపేటలోని ఎన్‌సీఆర్ ఎస్ఎంహెచ్ స్కూల్‌లో గురువారం నిర్వహించారు. 65 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్టు ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ అధికారి పులి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పఠాన్ కరిముల్లా మాట్లాడుతూ తమ పాఠశాలలో రెండు వందల మందితో రెండు ఎయిర్ వింగ్ టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం 100 మందికి ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్‌ను ప్రదానం చేస్తున్నామని పేర్కొన్నారు. సర్టిఫికెట్ పొందిన వారికి ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ వంటి రంగాల్లో సెలక్ట్ అయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే ఉద్యోగాల్లో ఈ సర్టిఫికెట్ పొందిన వారికి రిజర్వేషన్ కూడా వర్తిస్తుందని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అలాగే పలువురికి ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు అమిత్‌సింగ్, అభిషేక్ శర్మ, కె.స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంఘ్ ఆవిర్భావ దినోత్సవం

జెండా ఆవిష్కరణలో సంఘ్ నాయకులు

తెనాలిటౌన్:భారతీయ మజ్దూర్ సంఘ్ 72వ ఆవిర్భావ దినోత్సవం గురువారం తెనాలిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్, మార్కెట్ సెంటర్ వద్ద భారతీయ మజ్దూర్ సంఘ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మారీసుపేటలోని కో–ఆపరేటివ్ సొసైటీలో సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. భారతీయ మజ్దూర్ సంఘ్ అతిపెద్ద కార్మిక సంఘమని, అనేక రకాల సంఘాల్లో విస్తరించి అగ్రగామిగా ఉందని రాష్ట్ర అధ్యక్షులు తంగిరాల రఘురామ్ చెప్పారు. దేశ హితం, పారిశ్రామిక హితం, కార్మిక హితం, అనే నినాదంతో భారతీయతను ప్రతిబింబిస్తూ, కార్మికులకు అవగాహన కల్పిస్తుందన్నారు. తెనాలిలో అందరిని కలుసుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏపీసీపీడీఈఎల్, విజయవాడ యూనిట్ గౌరవ అధ్యక్షులు ఎ.సీతారాములు, జిల్లా జాయింట్ సెక్రటరీ డి.రాజేష్, రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు రమణ, ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు గురుబ్రహ్మం, శ్రీధర్, కార్మికులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ



వారాహి అమ్మవారు

సారె సమర్పిస్తున్న మహిళలు

తెనాలిటౌన్:ఆషాఢ మాసం విశేష పర్వదినం సందర్భంగా వారాహి అమ్మవారు, కనకదుర్గా దేవికి సారె సమర్పణ, భక్తులకు అన్నదానం వైభవంగా నిర్వహించినట్టు అర్చకులు దుర్భ హరిబాబు స్వామి తెలిపారు. స్థానిక బాలాజీరావుపేట శివారు ప్రధాన అయ్యప్ప దేవాలయంలో వేంచేసి ఉన్న కనకదుర్గాదేవి అమ్మవారికి గురువారం వారాహి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆషాఢ మాస సారె సమర్పణ కనులపండుగగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు హరిబాబు స్వామి మాట్లాడుతూ విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ఆషాఢమాస సారె సమర్పించారని చెప్పారు. అమ్మవారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఉచితంగా వైద్య పరీక్షలు

తెనాలిఅర్బన్:విద్యార్థినులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత, పీసీఓఎస్, నెలసరి సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ స్త్రీల వ్యాధుల నిపుణురాలు డాక్టర్ గామిడి అనూష సూచించారు. స్థానిక జేఎంజే మహిళా కాలేజీలో ఇంటర్మీడియెట్ విద్యార్థినులకు గురువారం ఉచిత గైనకాలజీ వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ గామిడి అనూష విద్యార్థినులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు, ఆరోగ్య సూచనలు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ శాంత, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ రోజ్లీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఎంపీటీఎం ప్రదర్శన

తెనాలి అర్బన్: పాఠశాలల్లో శుక్రవారం జరగనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా మారీసుపేటలోని ఎన్‌సీఆర్ ఎస్ఎంహెచ్‌స్కూల్‌లో ఎంపీటీఎం అక్షరాలు ప్రతిబింబించే విధంగా విద్యార్థులు చేసిన ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. చిత్రకారుడు బెల్లంకొండ వెంకట్ ఆధ్వర్యంలో గురువారం స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పఠాన్ కరిముల్లా, ఉపాధ్యాయులు పాలపర్తి శ్రీనివాసరావు, సోమశేఖర్, ఛాయాదేవి, సంపూర్ణ, కాత్యాయని, మాధవి, నాగిరెడ్డి, హబీబ్ బాషా, కరిముల్లా సలీమ్, పులి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పేకాటాడుతున్న నలుగురిపై కేసు నమోదు

కొల్లిపర:స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో రిటైర్డ్ రెవెన్యూ అధికారి ఇంట్లో పేకాటాడుతున్న నలుగురిని గురువారం అరెస్ట్ చేసినట్లు తెనాలి రూరల్ సీఐ షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బందితో కలసి దాడి చేయగా నలుగురు పట్టుబడినట్లు చెప్పారు. వారి నుంచి రూ.21, 500 నగదు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

భూమి కోసం రైతు పోరాటం!

- ఏడాదిగా అధికారుల చుట్టూ...
- పీజీఆర్ఎస్‌లోనూ దక్కని న్యాయం
- అదేమంటే కోర్టుకు వెళ్లమని సలహా ఇస్తున్నారని ఆవేదన



నాటి సబ్ కలెక్టరుకు అర్జీనిచ్చిన హరిశంకరరావు (ఫైల్)

తెనాలి:పట్టణంలోని పినపాడుకు చెందిన ఓ వ్యక్తి కొన్నేళ్ల క్రితం సమీప మల్లెపాడు పంచాయతీ పరిధిలో 48 సెంట్ల విస్తీర్ణం కలిగిన పంట పొలాన్ని భార్య పేరిట కొనుగోలు చేశారు. అడంగల్, పట్టాదారు పుస్తకంలో అదే విస్తీర్ణంతో ఉంది. రీసర్వేలో 46 సెంట్లు మాత్రమే చూపటంతో సర్వేకు దరఖాస్తు చేశారు. సర్వేలో పక్కనున్న పొలంలో రెండు సెంట్లు అదనంగా ఉంది. సంబంధిత యజమానిని సంప్రదించి, ఇప్పించాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదు. అదేమంటే కోర్టుకు వెళ్లాలని ఉచిత సలహా ఇచ్చారు. బాధితుడు పినపాడు నివాసి అంగిరేకుల హరిశంకరరావు తెలిపిన వివరాల మేరకు... మల్లెపాడు పరిధిలో సర్వే నెంబరు 154లో 48 సెంట్ల పంట పొలాన్ని కొనుగోలు చేశారు. రీసర్వేలో 46 సెంట్లు మాత్రమే చూపిస్తోంది. తన పరిధిలోని సచివాలయంలో సర్వేకు దరఖాస్తు చేస్తే సమాధానం లేదు. దీంతో తన భూమిని రీసర్వే చేయించి సర్వే సర్టిఫికెట్‌ను ఇప్పించాలని కోరుతూ గతేడాది ఆగస్టు 4న అప్పటి సబ్‌కలెక్టర్ సంజనా సింహాకు అర్జీనిచ్చారు. సర్వేయరు వచ్చి తన పొలం, పక్కనున్న పొలాన్ని సర్వే చేశారు. పడమరవైపున గల భూమిలో తన రెండు సెంట్ల స్థలం కలిసిందని సర్వేయర్ గుర్తించారు. వారి భూమికి సంబంధించిన పత్రాల ప్రకారం 2.5 ఎకరాల భూమి ఉంది. అందులో 1.03 ఎకరాల భూమిని విక్రయించారు. మిగిలిన 1.02 ఎకరాలు వారి పేరునే ఉంది. విక్రయించిన 1.03 ఎకరాలకు గాను అక్కడ విస్తీర్ణం 1.05 ఎకరాలుగా ఉంది. ఇదే విషయాన్ని సర్వే అధికారులు ధ్రువీకరించుకున్నారు. పక్కనున్న పొలం యజమానిని సర్వే కోసం సంప్రదిస్తే, ప్రస్తుతం పంట ఉన్నందున కొంతకాలం ఆగాలని సూచించటంతో ఆగిపోయారు. ఇక అప్పట్నుంచి ఈ అంశాన్ని పక్కన పెట్టేశారని బాధితుడు ఆరోపించారు. గతేడాది అక్టోబరు 29న ముఖ్యమంత్రి కార్యాలయంలో ఇదే అంశంపై ఫిర్యాదు (జీఎస్‌టీ 20251029610) చేశారు. అయినా పరిష్కరించటం లేదనీ, ఏ అధికారి వచ్చినా, తన భూమిని చూసి వెళుతున్నారు మినహా, అదనంగా కలిసిన పంటపొలాన్ని పట్టించుకోవటం లేదని ఆవేదన పడుతున్నారు. పక్కనున్న భూమి యజమాని అంగీకరిస్తే ఆ రెండు సెంట్లు ఇవ్వగలమని చెబుతున్నారని కూడా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీని ఇవ్వటం మినహా నిజమైన పరిష్కారం లభించటం లేదని ఆవేదన పడుతున్నారు. ఏడాదికాలంగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరక్కపోగా, ఇప్పుడు కోర్టును ఆశ్రయించమని ఉచిత సలహా ఇచ్చారని చెప్పారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank — ALLAHABAD

తెనాలి బ్రాంచి

డోర్ నెం.14-4-28, బలిజేపల్లివారి వీధి, మారీస్‌పేట, తెనాలి - 522202, గుంటూరు జిల్లా. ఫోన్: 08644 227709. ఇ-మెయిల్: tenali@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

"APPENDIX - IV-A" [See proviso to rule 8(6) / 9(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/9(1) తో చదువుకునసే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.22-07-2026 తేదీ నాటికి రూ.1,27,57,921/- (అక్షరాల ఒక్క కోటి ఇరవైఏడు లక్షల యాభైఏడు వేల తొమ్మిది వందల ఇరవైఒక్క రూపాయలు మాత్రమే) వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. మరియు సదరు ఆస్తిని ది.27-08-2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "ఆక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని 1) మెస్సర్స్ రవీంద్ర ఇంజనీరింగ్ మరియు సాల్వెంట్స్(ఋణగ్రహీత), యజమాని: సంకా రవీంద్ర ప్రసాద్, డి.నెం.14-5-5, శ్రీ మహలక్ష్మీ నిలయం, గోవిందరాజువారి వీధి, తెనాలి, గుంటూరు–522202, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీ సంకా రవీంద్ర ప్రసాద్ (సంస్థ యొక్క యజమాని) తండ్రి: ఆంజనేయులు, డి.నెం.14-5-5, మారిస్‌పేట, గోవిందరాజువారి వీధి, తెనాలి, గుంటూరు–522202, ఆంధ్రప్రదేశ్, 3) శ్రీమతి సంకా హిమబిందు (హామీదారురాలు) భర్త: సంకా శ్రీనివాస్, డి.నెం.14-5-5, మారిస్‌పేట, గోవిందరాజువారి వీధి, తెనాలి, గుంటూరు–522202, ఆంధ్రప్రదేశ్, 4) శ్రీమతి సంకా బిందు మాధవి (హామీదారురాలు) భర్త: సంకా రవీంద్ర, డి.నెం.14-5-5, మారిస్‌పేట, గోవిందరాజువారి వీధి, తెనాలి, గుంటూరు–522202, ఆంధ్రప్రదేశ్, మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ- వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరములు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : ఐటమ్ నెం.1 : (దస్తావేజు నెం.4282/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యాపదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు:** బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-3 అ॥, **దక్షిణం:** షేక్ మీరావలి యొక్క ఆస్తి 96-00 అ॥, **పడమర:** రైల్వే యొక్క ఆస్తి 10-00 అ॥, **ఉత్తరం:** దేపతి హిమబిందు ఆస్తి యొక్క హద్దు (2వ ఐటమ్) 98-06 అ॥.

ఐటమ్ నెం.2 : (దస్తావేజు నెం.4283/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 సందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యాపదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు:** బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-9 అ॥, **దక్షిణం:** 1వ ఐటమ్ 98-06 అ॥, **పడమర:** రైల్వే యొక్క ఆస్తి 10-00 అ॥, **ఉత్తరం:** నల్లా రామారావు యొక్క ఆస్తి 101-00 అ॥. సమీప డోరు నెం.14-4-87 నందు ఈ నాలుగు హద్దుల మధ్యగల 137.00 చ॥గు॥లు లేదా 115.00 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము అన్ని అనుభుక్తపు హక్కులతో సహా.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినసంత వరకు ఏమి లేవు
రిజర్వు ధర	రూ.1,36,32,300/-
ధరావత్తు సొమ్ము	రూ.13,63,230/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 27-08-2026 ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6695987397A

బిడర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను మరియు ఇయండి స్థితి కోసం support.baanknet@psballiance.com ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సంప్రదించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్: 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చటబద్ధమైన/ చటబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.

స్థలం: తెనాలి, తేదీ: 23-07-2026 — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి, గుంటూరు జిల్లా.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

90102 23706 (తెనాలి, వేమూరు, రేపల్లె)
99122 25447 (తెనాలి)

Office mail : sakshigntadvt@gmail.com